




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట
శుక్రవారం 10 అక్టోబర్ 2025

## జెండాలు మోసే కార్యకర్తలకు
# పదవుల దూరమే..!

**కొండాపూర్ మేజర్ న్యూస్**

రాజకీయాల్లో ప్రతి ఎన్నికల సమయంలో ఒకే ప్రశ్న మారుమ్రోగుతోంది ు "పార్టీకి నిబద్ధతగా పనిచేసిన కార్యకర్తలకు ఎప్పుడు న్యాయం జరుగుతుంది..?"ఇరవై సంవత్సరాలుగా పార్టీ జెండా మోస్తూ, కుటుంబాన్ని, వ్యాపారాన్ని పక్కనబెట్టి రాజకీయాల కోసం బతికిన ఎన్నో నిజాయితీ కార్యకర్తలు నేడు నిరాశలో మునిగిపోయారు. పార్టీకి కట్టుబడి %-% పదవుల జోలికి పోని సైనికులు మండలంలో 15%-%20 ఏళ్లుగా ఒకే పార్టీకి నిబద్ధతతో పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలు పదవులు దక్కక బాధపడుతున్నారు. ఎన్నికల సమయానికి డబ్బులు ఉన్నవారు ఏదో పార్టీలో చేరి టికెట్లు తీసుకుంటే, నిజాయితీగా పనిచేసినవారిని మాత్రం పక్కనపెడుతున్నారు. "మా పార్టీ అధికారంలోకి రావాలి" అంటూ రాత్రింబవళ్లు పని చేసినవారే నేడు అదే పార్టీల నేతల కళ్లల్లో "శత్రువులుగా" మారిపోతున్నారు.



ఆర్థిక బలం ఉన్నవారికే టికెట్లు %-% రాజకీయాలు వ్యాపారాల మార్గం!

నేటి రాజకీయాలు డబ్బు ఆధారిత రాజకీయాలు అయ్యాయని మండలస్థాయి నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబ్బు,

మిగతా 2 లో..

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

జిల్లా పరిధిలోని కొమురవెల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మికంగా సందర్శించారు.మెడికల్ ఆఫీసర్ సెలవు సిబ్బంది తీసుకున్నట్లుగా తెలుపగా సెలవు మంజూరు గురించి డిఎం అండ్ ఎచ్ ఓ కీ ఫోన్ చేసి నిజనిర్ధారణ చేశారు.

మిగతా 2 లో..

# హైకోర్టు చర్యతో ఆశావాహుల్లో నిరాశ

**చేగుంట:: మేజర్ న్యూస్::**

స్థానిక ఎన్నికలు మూడు నెలల్లో పూర్తి చేయాలన్న హైకోర్టు ఆదేశానుసారం ఎన్నికల సంఘం షెడ్యూల్డ్ విడుదల చేసింది. ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించాలన్న సంకల్పంతో ఆర్డినెన్స్ తెచ్చేందుకు ప్రయత్నించిన అధికాస్త గవర్నర్ వద్ద పెండింగ్లో ఉండడంతో ప్రభుత్వం ప్రత్యేక జీవో ద్వారా 42% రిజర్వేషన్లను బీసీలకు ఇవ్వాలని జీవో తీసుకువచ్చింది. ఈ మేరకు స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు రిజర్వేషన్లు సైతం వెలువడ్డాయి. దాంతో గత సంవత్సరం నర కాలంగా ఎదురుచూస్తున్న స్థానిక ఎన్నికలలో పోటీలు చేసేందుకు చాలామంది సిద్ధమయ్యారు. ఎన్నికలు కచ్చితంగా జరుగుతాయని ఆశావాహులు ఎదురుచూస్తున్న సమయంలో 42 శాతం రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ కోర్టుకు వెళ్లడంతో అందరిలో సందిగ్ధం నెలకొంది. గత నెల రోజులుగా ఆశ అడియాశల మధ్య కొట్టుమిట్టాడుతున్న స్థానిక ఎన్నికలలో పోటీ చేయాలన్న



మిగతా 2 లో..

## ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు మంచి వేదికలు

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**



జీవితంలో ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు మంచి వేదికలని జిల్లా కలెక్టర్ కె హైమావతి అన్నారు. గురువారం సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడ్ గ్రామ పరిధిలో ఉన్న ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ను కలెక్టర్ సందర్శించి, విద్యార్థులకు అందించే శిక్షణ తరగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రిన్సిపల్ రామానుజతో పాటు, ట్రైనింగ్ టీచర్స్ అందరితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతకు

మిగతా 2 లో..

## క్షేత్రస్థాయిలో నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన
# జిల్లా ఎన్నికల అధికారి



**సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.,.....**

2 వ సాధారణ ఎన్నికల-2025 ప్రక్రియలో భాగంగా గురువారం రోజున జిల్లా కేంద్రంలోని సిద్దిపేట అర్బన్, సిద్దిపేట రూరల్ మండలం మరియు కొమురవెల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయాలలో మొదటి విడత జడ్పిటిసి మరియు ఎంపిటిసి నామినేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె

మిగతా 2 లో..

## పోలీసు నిర్బంధాలు మాకు మా పార్టీకి కొత్త కాదు .



మిగతా 2 లో..

# జెండాలు మోసే కార్యకర్తలకు పదవుల దూరమే..!

(మొదటి పేజీ తరువాయి..)

వ్యాపార బలం ఉన్నవారే టికెట్లు పొందుతూ, అధికార పార్టీలలో పదవులను అనుభవిస్తున్నారు.ఒకే ఓటుతో వచ్చి గెలిచిన నేతల నుంచి, ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి వెళ్లి పదవులు పొందిన నేతల వరకు ౧ ఉదాహరణలు కొండాపూర్ మండలంలో తక్కువవు కావు.

మూడు దఫాలుగా ఎంపీపీ పదవులు %-% మారని "సిస్టం"

మూడు దఫాలుగా మండలంలో ఎంపీపీగా మారుతూ వచ్చిన నేతలు ఒక్కొక్కరుగా పార్టీలు మారి, పదవులు అనుభవించారు.ఎవరైనా పార్టీ మారినా %-% అధికారం ఎవరిదైతే, వారిదే పదవి అన్నది ఈ మండల రాజకీయాల మూల సూత్రంగా మారింది.ఒకప్పుడు కాంగ్రెస్‌లో ఎంపీపీగా గెలిచిన నేతలు, తర్వాత టిఆర్ఎస్‌లో పదవులు అనుభవించారు. నేతలు టికెట్లు ఆశిస్తూ "సొంతగూటి" చేరుతున్నారు. నిజాయితీ నాయకుల పట్ల అన్యాయం వాడుకుంటూ వదిలేస్తున్న పార్టీలుపార్టీలు ఆర్థిక బలం ఉన్నవారికి టికెట్లు ఇస్తూ, నిజాయితీగా పనిచేసినవారికి "నామినేటెడ్ పోస్టులు" అంటూ సంతృప్తి పరుస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఎన్నికల సమయంలో "డబ్బులు ఉన్నాయా?" అని అడిగి, తరువాత "మేము చూసుకుంటాం" అంటూ మాటలతో మోసం చేస్తున్నారని కార్యకర్తలు అంటున్నారు.

గెలిచినా ఓడినా ఒకే సత్యం: వాడుకునే రాజకీయాలు

గెలిచిన, ఓడిన వారందరూ ఒకే తీరుగా వాడుక బాణాలుగా మారిపోయారని కార్యకర్తల. ఆవేదన డబ్బులు ఉన్నవారే మళ్లీ టికెట్లు తీసుకుని గెలుస్తున్నారుబీ జెండాలు మోసిన నిజాయితీ కార్యకర్తలు మాత్రం ఇప్పటికీ జెండాల కిందే నిలబడి ఉన్నారు.

ఇప్పటికైనా ఆలోచించండి రాజకీయాల కంటే అభివృద్ధి ముఖ్యం

నేటి రాజకీయాల ముఖచిత్రం స్పష్టమైపోయింది. డబ్బు లేకుండా పదవి సాధ్యం కాదని తెలిసిన నిజాయితీ కార్యకర్తలు ఇప్పుడు వ్యాపారాలపై, అభివృద్ధిపై దృష్టి పెట్టాలని పిలుపునిస్తున్నారు."అవకాశం వచ్చినప్పుడు రాజకీయాలు చేయొచ్చు కానీ జీవితం రాజకీయాలకే పరిమితం కాదు" అని కొందరు మండలస్థాయి నాయకులు తమ మనసులోని మాట చెబుతున్నారు.

# పోలీసు నిర్బంధాలు మాకు మా పార్టీకి కొత్త కాదు

## బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎం పద్మ దేవేందర్ రెడ్డి.

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

ఆర్టీసీ చార్జీల పెంపు నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ 'చలో బస్‌భవన్' కార్యక్రమాన్ని చెప్పటింది . ఈ నేపథ్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను, మాజీ మంత్రి హరీష్ రావు ను, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను,తనతోపాటు బీఆర్ఎస్ నాయకుల ఇండ్ల ముందు భారీగా పోలీసుల మోహరింపుపై, ప్రభుత్వం పైన పద్మాదేవేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ... పెంచిన చార్జీలకు వ్యతిరేకంగా శాంతియుతంగా బస్సు భవన్ కు వెళ్లి ఒక వినతి పత్రం ఇద్దామని పార్టీ పిలుపునిచ్చింది. చార్జీలను వెనక్కి తీసుకోవాలని కోరాలని అనుకున్నాం.10 సంవత్సరాలలో కెసిఆర్ ప్రభుత్వంలో బస్సు చార్జీలు పెంచలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 22 నెలలకి బస్సు చార్జీలు పెంచడంపై మండిపడ్డారు. ఫ్రీ బస్సు అంటూనే బస్సు చార్జీలు పెంచడం సామాన్య మానవుల పై భారం పడడం అన్యాయమని అన్నారు. చలో బస్‌భవన్ కు వెళ్లనియ్యకుండా ఆపడం కోసం ఇంతమంది పోలీసులను నాయకుల ఇంటి ముందుకు పంపారని మండిపడ్డారు. ఎన్ని రకాల కుట్రలు చేసినా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సు చార్జీలను వెనక్కి తీసుకొనే దాకా నిరసన తెలుపుతూనే ఉంటామని,ఇలాంటి పోలీసు నిర్బంధాలు తముకు, బీఆర్ఎస్ పార్టీకి కొత్త కాదని స్పష్టం చేశారు. పెంచిన బస్సు చార్జీలను వెనక్కి తీసుకోవాలని బస్సు పవన్ కు వెళ్లి వినతి పత్రం అందజేస్తాం అంటే వెళ్లకుండా పొద్దున్నే నాయకుల ఇంటి ముందు పోలీసులు వచ్చి హౌస్ అరెస్ట్ చేయడం ఇదేనా ప్రజాపాలన అంటే గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వమే చెప్పాలన్నారు.

# యువకుడు ఆత్మహత్య

**న్యాల్ కల్, సూర్య మేజర్ న్యూస్ :**



-పురుగుల మందు మున్సిపల్ కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన న్యాల్కల్ లో గురువారం చోటుచేసుకుంది. హద్నూర్ ఎస్ఐ సుజిత్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ గ్రామానికి చెందిన మచ్కురి పవన్ (19) యువకుడు జహీరాబాద్ మున్సిపల్ కార్యాలయంలో గత కొన్ని నెలలుగా కార్మికునిగా పనిచేస్తున్నాడు. అయితే ఏమి జరిగిందో ఏమో కానీ న్యాల్కల్ గ్రామ శివారులో ని తన వ్యవసాయ పొలంకు బుధవారం వెళ్లి తన వెంట తెచ్చుకున్న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆ సమయంలోనే పవన్ తల్లి జయమ్మ పొలానికి పొలానికి చేరుకోగానే తన కొడుకు పవన్ నురుగులు కక్కుతూ కనిపించాడు దీంతో అప్రమత్తమైన జయమ్మ గ్రామస్తులకు సమాచారం అందించదంతో ప్రైవేట్ వాహనంలో జిల్లా కేంద్రమైన బీదర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో పవన్ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కాగా వ్యక్తిగత కారణాలతోనే పవన్ ఆత్మహత్యకు పాల్పడీనట్లు పోలీసులు తెలిపారు. మృతుడు తల్లి జయమా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుజిత్ తెలిపారు.

# క్షేత్రస్థాయిలో నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి

(మొదటి పేజీ తరువాయి..)

మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం జిల్లాలోని మొదటి విడతలు 15 జడ్పీటీసీ 125 ఎంపీటీసీ స్థానాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి ఈ నెల 9 నుండి నామినేషన్ ప్రక్రియ ప్రారంభం అయ్యాయన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం నామినేషన్ అభ్యర్థి కార్యాలయం విచ్చేసిన సమయం మొదలు నామినేషన్ వేసి వెళ్ళే వరకు వీడియో గ్రఫీ తప్పనిసరిగా చెయ్యాలన్నారు.నామినేషన్ వేసే అభ్యర్థితో సహా ముగ్గురిని మాత్రమే లోనికి అనుమతించాలన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థులకు నామినేషన్ ప్రొసెస్ కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చెయ్యడంతో పాటు మోడల్ ఫార్మాట్ పెట్టడం జరిగిందని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఎంపిడిఓ మరియు అర్ ఓ లను ఆదేశించారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి..)



ఓపి రిజిస్టర్ చెక్ చేస్తూ ఓపి కౌంట్, ఫార్మా కౌంట్ మ్యాచ్ కావట్లేదని అసహనం వ్యక్తం చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేస్తూ అనుమతి లేనిదే ల్యాబ్ టెక్నీషియన్ ప్రకాష్ గైర్హాజరు పైన ఆగ్రహం వ్యక్తం చేసి యాక్షన్ తీసుకోవలసిందిగా డిఎంఅండ్‌ఎచ్ఓ నీ ఫోన్ ద్వారా ఆదేశించారు. ఆసుపత్రి అన్ని గదులు పరిశీలిస్తూ ల్యాబ్ గదిలో పరిశుభ్రంగా లేదని అటెండర్ పైన ఆగ్రహం వ్యక్తం చేసి విధులు సక్రమంగా నిర్వహించాలని లేనిహెడల కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఓపికగా మెరుగైన వైద్యం అందించడమే వీధి అని సిబ్బందిని ఆదేశించారు.

# హైకోర్టు చర్యతో ఆశావాహుల్లో నిరాశ

(మొదటి పేజీ తరువాయి..)

ఆశావాదులకు గురువారం హైకోర్టు జీవో తో పాటు ఎన్నికల నోటిఫికేషన్ పై స్టే ఇవ్వడంతో నిరాశకులోనయ్యారు. ఎన్నికలు కచ్చితంగా నెలన్నర పాటు వాయిదా పడుతున్నాయి అన్న విషయాన్ని ఆశావాహులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్థానిక ఎన్నికల రిజర్వేషన్లతో పాటు ఎన్నికలను నిర్వహించేందుకు అధికారులు అన్ని చర్యలు తీసుకున్నారు. వీటన్నిటినీ గ్రహించిన ఆశావాహులు గ్రామాలలో పోటీకి సిద్ధమై తమ మద్దతుదారులను సిద్ధం చేసుకున్నారు. పల్లెల్లో ఎక్కడో చూసిన రాబోతున్న ఎన్నికల గురించి మాట్లాడుకునేవారు. ఎం.పీ.టీ.సీ జెడ్. పి.టి. సి, సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారు కావడంతో అవకాశం ఉన్న అభ్యర్థులు ఆ మేరకు తమ వర్గాలను సిద్ధం చేసుకుంటూ,దావతులివ్వడం మొదలుపెట్టినప్పటికీ ఎన్నికలు జరుగుతాయో లేదో అన్న సందేహం కూడా వారిలో ఉండేది. అయినప్పటికీ తమ పట్టును కోల్పోకుండా ఉండేందుకు ఖర్చులకు సిద్ధమయ్యారు. ఎట్టి పరిస్థితుల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లతో ఎన్నికలు జరపాలన్న రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశం హైకోర్టు స్టే తో నిలిచిపోవడంతో చాలామంది బీసీ నాయకులు ఇది ప్రభుత్వం కుట్రేనని విమర్శించడం విశేషం.

# ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు మంచి వేదికలు

(మొదటి పేజీ తరువాయి..)

ఉపాధి అందించేందుకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ప్రారంభించి కొత్త కోర్సులలను తీసుకురావడం జరిగిందన్నారు. విద్యార్థులకు బస్సు సౌకర్యం అందివ్వడం తో పాటు రిక్వెస్ట్ బస్ స్టాప్ కల్పిస్తానని హామీ ఇచ్చారు.



# స్థానిక సంస్థల ఎన్నికల కోసం బిఆర్ఎస్ పార్టీ సన్నద్ధం

## దిశా నిర్దేశంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూర్ మండలానికి సంబంధించిన అన్ని గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలతో గురువారం మండల కేంద్రంలో సమావేశమైన మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కార్యముక్తులై కంకణ బద్ధులై ముందు జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చని పతాకాలను ఇంటింటికి గడపగడపకు తీసుకెళ్లి వారి మనుగడను ఎండగట్టాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి ఎవరికైతే పోటీ చేస్తారో వారికి ప్రతి కార్యకర్త అండగా నిలిచి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఎవ్వరు కూడా బాధ బేధాలు పెట్టుకోకుండా గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్ మాజీ జడ్పీటీసీ నాగేందర్, మాజీ కో ఆప్షన్ సభ్యులు సలీం, రాజశేఖర్ రెడ్డి, శివాజీ పటేల్, పండరి, సుధాకర్ పటేల్, నాగప్ప పటేల్, జైపాల్ రెడ్డి, శివకుమార్,జనార్దన్ రెడ్డి అశోక్ రెడ్డి, ముజామిల్, నగేష్ సెట్, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# 'ఛలో బస్ భవన్" కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ప్రభుత్వం,పోలీసుల అణచివేత చర్యలు.





**రామచంద్రపురం మేజర్ న్యూస్**

బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన "ఛలో బస్ భవన్" కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ప్రభుత్వం, పోలీసులు అడ్డంకులు ఉదయమే పటాన్‌చెరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ఆదర్శ్ రెడ్డి నివాసాన్ని పోలీసులు చుట్టుముట్టి హౌస్ అరెస్ట్ చేశారు.

శాంతియుతంగా జరగాల్సిన ప్రజా కార్యక్రమానికి అడ్డంకులు సృష్టించడం ద్వారా ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను ఉల్లంఘించిందని ఆదర్శ్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. పెంచిన చార్జీలపై ప్రజలకు జవాబు చెప్పలేని ప్రభుత్వమే ఈ విధమైన అణచివేత చర్యలకు దిగుతోందని ఆయన విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన ఛలో బస్ భవన్ కార్యక్రమం ప్రజల వాణిని వినిపించేందుకు, ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు చేపట్టిన ఉద్యమం అని ఆదర్శ్ రెడ్డి తెలిపారు. అయినా పోలీసులు చేసిన హౌస్ అరెస్ట్‌తో తాము వెనక్కి తగ్గబోమని, ప్రజా హక్కుల కోసం బిఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# 11న హనుమాన్ మందిరం మొదటి వార్షికోత్సవం

**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన రాయికోడ్ లోని హనుమాన్ మందిరం మొదటి వార్షికోత్సవంను ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్నట్లు ఉత్సవ నిర్వాహకులు తెలిపారు,ఈసందర్భంగా తేదీ:-10/10/2025 శుక్రవారం రాత్రి ఆలయ సన్నిధిలో భజన కార్యక్రమం అలాగే తేదీ:-11/10/2025 శనివారం ఉదయం ఆరు గంటల నుండి ఆంజనేయ స్వామికి అభిషేకం, హెూమము,హారతి అనంతరం ఆలయ సన్నిధిలో అన్నప్రసాదా వితరణ గావించండం జరుగుతుంది కావున ప్రతిఒక్కరు ఈ దైవ కార్యక్రమంలో పాల్గొనగలని తెలిపారు.

# తెల్లాపూర్ ప్రజలకు ఉచిత అంబులెన్స్ సర్వీస్



**రామచంద్రపురం మేజర్ న్యూస్**

మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు గతంలో తెల్లాపూర్ మున్సిపాలిటీకి సిఎస్ఆర్ నిధుల ద్వారా అందించినటువంటి అంబులెన్స్ సౌకర్యాన్ని గోపనపల్లిలోని అక్ష హాస్పిటల్ వారి సౌజన్యంతో తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజలకు 24x7 ఉచిత సర్వీసులు అందుబాటులోనికి వచ్చాయి.ఈ సర్వీస్ లను అందించడానికి తెల్లాపూర్ మున్సిపాలిటీ మరియు అక్ష హాస్పిటల్ ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి.ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదన్ చిలకపాటి, ఆర్థోపెడిక్ సర్జన్ డైరెక్టర్, అక్ష హాస్పిటల్స్, మాట్లాడుతూ "అక్ష హాస్పిటల్స్ సేవలు కేవలం ఆసుపత్రి సేవలకే పరిమితం కావు. ఉచిత అంబులెన్స్ సేవల ద్వారా అత్యవసర వైద్య సహాయం ప్రజలకు చేరువ కావడం మా లక్ష్యం." అన్నారు.ఈ అంబులెన్స్ సౌకర్యాన్ని వినియోగించుకోవడానికి 7402549999, 7386759108, నెంబర్లను సంప్రదించగలరు

# ధాబాలో అక్రమంగా కొనసాగుతున్న మద్యం సిట్టింగులు

## చోద్యం చూస్తున్న అధికారులు

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**




సదాశివపేట పట్టణంలోని ఓ దాబాలో విచ్చలవిడిగా అక్రమంగా మద్యం సిట్టింగులు యదేచ్ఛగా జరుగుతున్నాయి. పగలు రాత్రి అనే తేడా లేకుండా దాబాలో మద్యం ఏరులై పారుతోంది. డాబా నిర్వాహకులు ఏదేచ్ఛగా మద్యం సిట్టింగులు నిర్వహిస్తూ అక్రమంగా వ్యాపారాన్ని నడిపిస్తున్నారు. హైవేకు ఆనుకొని ఉండడంతో మద్యం తాగి వాహనాలు నడపడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆధారాలతో సహా యజమానులను ప్రశ్నించినా తమను ఎవరు ఏమి చేయలేరని విలేకరులనే బెదిరిస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు వెంటనే ధాబా పై చర్యలు తీసుకోవాలని సదాశివపేట పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# క్రికెట్ పోటీలు ప్రారంభం

**అందోల్ మేజర్ న్యూస్:**

జోగిపేట పట్టణంలోని హైస్కూల్ గ్రౌండ్లో నిర్వహిస్తున్న సూపర్-8 ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి జోగిపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లికార్జున గుప్తా ముఖ్యఅతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయ్ కుమార్ జిన్నా, మహేష్ యాదవ్, సిహెచ్. సాయి కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ బూత్ లను సందర్శించిన రాష్ట్ర ఎన్నికల పరిశీలన అధికారి వెంకటేశ్వర్ రెడ్డి..



**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలో గురువారం స్థానిక ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల పరిశీలన అధికారి ఆసం వెంకటేశ్వర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ నగేష్,లు నామినేషన్ కార్యాలయం ఎన్నికల పోలింగ్ బూత్ లను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరగాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఎన్నికల అధికారులకు అన్ని వసతులు కల్పించాలని ఎన్నికల విషయంలో ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి,ఏపీవో శ్రీనివాస్, ఇన్చార్జ్ ఎంపీవో వెంకట నరసింహారెడ్డి, రామాయంపేట సిఐ వెంకట్ రాజా గౌడ్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జడ్పిటిసి ఎంపీటీసీ మరియు సర్పంచ్ ఎన్నికల నామినేషన్‌ల పై శిక్షణ

## తూప్రాన్ ఆర్.డి.ఓ జయ చంద్రా రెడ్డి.



**తూప్రాన్ : మేజర్ న్యూస్**

తూప్రాన్ డివిజన్ పరిధిలో ఉన్న 6 మండలాలలో జరగబోయే జెడ్పీటీసీ, ఎంపీటీసీ , సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల సిబ్బందికి గురువారం శిక్షణా నిర్వహించారు, ఆర్డిఓ జయ చంద్రారెడ్డి, మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే రిటర్నింగ్ ఆఫీసర్లు, సహాయ అధికారులు, పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు. శిక్షణలో నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, తుది జాబితా ప్రకటించడం, పోలింగ్ మరియు ఓట్ల లెక్కింపు వంటి అన్ని దశలపై అధికారులకు సమగ్ర అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా నామినేషన్ ప్రక్రియపై వివరంగా చర్చించారు ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులు సూచించారు. శిక్షణలో పాల్గొన్న సిబ్బంది తమకు అప్పగించబడిన బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారులు చంద్రశేఖర్ రెడ్డి, జ్ఞాన జ్యోతి, ఆంజనేయులు, శ్రీకాంత్, డిప్యూటీ తాసిల్దార్ ప్రభుదాస్, ఎంపీడీవోలు, పంచాయతీ రాజ్ అధికారులు, రిటర్నింగ్ ఆఫీసర్లు, పంచాయతీ సెక్రటరీ కల్పన, తదితరులు పాల్గొన్నారు,

## సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల కేంద్రంతో పాటు కల్వకుంట మరియు రజాక్ పల్లి గ్రామాల్లో గురువారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. ప్రభుత్వం ఎ- గ్రేడ్ రకానికి క్వింటాల్ కి రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 చెల్లిస్తుందని రైతులకి తెలియజేయడం జరిగింది. రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే ధాన్యాన్ని విక్రయించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు మౌనిక , రమ్య , సీఈఓ శోభ మరియు రైతులు బాబు,కుమార్, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే రోహిత్ రావు..

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,తండ్రి బాలరాజు గౌడ్, కు బ్రెయిన్ స్ట్రోక్ రాగా గురువారం వెంకటేష్ కుటుంబ సభ్యులను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,పరామర్శించారు. అలాగే మాజీ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నసీరుద్దీన్ తండ్రి షాపుద్దీన్,ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం తాజా మాజీ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు అమరసేనారెడ్డి,కి ఆరోగ్య రీత్యా ఆపరేషన్ కావడంతో వారిని వారి కుటుంబ పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ప్రతి ఒక్క కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు గ్రామ అధ్యక్షుడు కొమ్మట బాబు,రమేష్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఆకుల బాలయ్య, శ్రీనివాస్ నాయక్,రవి నాయక్, బన్నీ,రమేష్,గరుగుల శ్రీనివాస్,రాజునాయక్, పాల్గొన్నారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల కన్వీనర్ గా ప్రవీణ్ కుమార్..

**పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్**



తెలంగాణ రాజాజ్యధికార పార్టీ పెద్ద శంకరంపేట మండల కన్వీనర్ గా మల్కాపూర్ గ్రామానికి చెందిన ప్రవీణ్ కుమార్ ఎన్నికయ్యారు.. గురువారం పార్టీ వ్యవస్థాపకులు ప్రజానాయకుడు తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో ప్రవీణ్ కుమార్ పార్టీ కండువా కప్పుకొని తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు.. పెద్ద శంకరంపేట మండలంలో పార్టీ బలోపేతానికి తనవంతు తనకృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తూ సమస్యలను పరిష్కరించేలా పార్టీ కార్యకలాపాలు కొనసాగిస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నగేష్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్. నాయకులు యాదగిరి గౌడ్ రాములు నాగభూషణం కుమార్ శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన మెదక్ ఆర్డీవో రమాదేవి..

**పెద్ద శంకరంపేట్.. . మేజర్ న్యూస్**

పెద్ద శంకరంపేట లోని ఎంపీడీవో కార్యాలయంలో జెడ్పిటిసి ఎంపిటిసి స్థానాలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియను మెదక్ ఆర్డిఓ రమాదేవి గురువారం పరిశీలించారు.. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షాకీర్ అలీ. ఎంపీ ఓ జాకీర్ హుస్సేన్.. ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు..



## ధార్మిక చింతన తోనే మానసిక ప్రశాంతత....

**పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్**



పెద్ద శంకరం పేట మండల కేంద్రానికి సమీపం లో ఉన్న ప్రముఖ శైవ క్షేత్రం కొప్పోల్ ఉమా సంగమేశ్వర స్వామి వారి ఆలయం లో సహజానంద సరస్వతి స్వామి వారి 15 వ వార్షిక ఆరాధన కార్యక్రమం లో ప్రత్యేక పూజ లో పాల్గొన్న రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానందా సరస్వతి స్వామి వారు భక్తులను ఉద్దేశించి ధార్మిక ప్రసంగం చేశారు. భక్తులు తరచూ ఆలయాలు సందర్శిస్తూ ధార్మిక చింతన కలిగి ఉండాలని సర్వ ప్రాణుల పట్ల ప్రేమాభిమానములు కలిగి ఉండాలని హితబోధ చేశారు. ఈ ప్రత్యేక పూజ లో నాచారం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మధుసూదనానంద సరస్వతి స్వామి వారితో బాటు ప్రముఖ వేద పండితులు గుడి. చంద్ర శేఖర్. నరహరి శర్మ, దిగంబర శర్మ, సోమశేఖర్ శర్మ, సాయి గురువు గారు . రాఘవేంద్ర చారి. గుడి. సంతోష్ కుమార్, చెదిరే. రమేష్ శర్మ, ఆంజనేయ శర్మ ఆలయ పూజారి సంగప్ప తదితరులు పాల్గొన్నారు....

## సొంత గ్రామాలకు రోడ్డు వెయించలేని

# వాళ్లు మాపై నిందలా....

**అందోల్ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా...?**
**పింక్ బుక్ కాదు....ఖాకీ బుక్ నడుస్తోంది...**
**మీ బెదిరింపులకు భయపడేది లేదు...**
**మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు...**



**అందోల్ మేజర్ న్యూస్:**
అందోలు నియోజకవర్గ అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా? అని బీఆర్ఎస్ పార్టీ నాయకులకు అందోలు జోగిపేట మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఆకుల చిట్టిబాబు సవాల్ విసిరారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలోనే సుమారుగా రూ. వెయ్యి కోట్లను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహ మంజూరు చేసిన నిధులతోనే అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. బీఆర్ఎస్ హాయంలో ఏర్పాటు చేసిన నేషనల్ హైవే రోడ్డు నిర్మాణంతో జోగిపేటకు వ్యాపార పరంగా తీవ్ర నష్టం చేసిన ఘనత మీకే దక్కుతుందన్నారు. జోగిపేటను వ్యాపారపరంగా అభివృద్ధి పరిచేందుకు సుమారుగా 30 నుంచి 40 గ్రామాలను అనుసంధానం చేసేందుకు అజ్జమర్రి నుంచి రూ.80 కోట్లతో జోగిపేట వరకు రోడ్డును వేయిస్తున్నారని, మీ కళ్లకు కనిపించడం లేదన్నారు. దీంతో అటువైపు భూములు రెట్లు కూడా పెరిగాయన్నారు. అందోలు వద్ద రూ.43 కోట్లతో నర్సింగ్ కళాశాల, రూ.60 కోట్లతో 150 పడకల ప్రభుత్వాసుపత్రిని మంజూరు చేసి, 60 శాతం పనులు కూడా పూర్తయ్యాయన్నారు. పదేళ్లుగా మున్సిపాలిటీ భవనాన్ని నిర్మించలేని దద్దమ్మలు మీరేనని, పుట్టింగ్ స్థాయిలోనే నిర్మాణం చేపట్టి బిల్లులు స్వాహా చేసిన చరిత్ర మాజీ ఎమ్మెల్యే సోదరులకే దక్కుతుందన్నారు. మంత్రి దామోదర్ మున్సిపాలిటీ భవనానికి రూ. 6 కోట్లను మంజూరు చేసిన పనులు కొనసాగుతున్నాయన్నారు. సంగుపేట నుంచి అన్నాసాగర్ వరకు రోడ్డు వెడల్పు, డివైడర్ పనులకు మాజీ మంత్రి హరీష్‌రావు శంకుస్థాపన చేసారే తప్ప పనులు చేపట్టకపోవడంతో నిధులు రద్దు అయ్యాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి దామోదర్ ప్రత్యేక చొరవతో రూ.20 కోట్లను మంజూరు చేసి, రోడ్డు పనులు జరుగుతున్నాయని ఒక్కసారి వచ్చి చూస్తే తెలుస్తుందని ఆయన ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ నాయకులను అనేక ఇబ్బందులకు గురిచేశారని, అక్రమంగా కేసులు బనాయించారని, కానీ మా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీఆర్ఎస్ నాయకులపై ఏలాంటి కక్ష్యసాధింపులకు పాల్పడలేదన్నారు. మాజీ మంత్రి హరీష్‌రావు పింక్ బుక్‌లో రాస్తున్నామని చెప్పడం, నాలుకలు కోస్తామని బీఆర్ఎస్ నాయకులు బెదిరించడమేనని, మీ బెదిరింపులకు భయపడేది లేదని, పింక్ కాదని...ప్రస్తుతం ఖాకీ బుక్ నడుస్తుందని, చట్టం తనపని తాను చేసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను కల్పిస్తే, బీసీలను అన్ని విధాలుగా అణిచివేసేందుకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్రలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. పదేళ్లు అధికారంలో ఉన్నా మాజీ జడ్పీ చైర్ పర్సన్ భర్త జైపాల్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ పి.నారాయణలు వారి స్వగ్రామాలకు కనీసం రోడ్లు కూడా వేసుకోలేదని ఆయన ఆరోపించారు. నామినేటేడ్ పదవులను అమ్ముకున్న చరిత్ర మీదని, కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపునిచ్చే నాయకుడు మంత్రి దామోదర్ ఒక్కరేనన్నారు. మీకు అభివృద్ధి చేయడం చేతగాక కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో అత్మ కమిటీ డైరెక్టర్‌లు చిట్యాల మధు, తుడుం యాదయ్య, ఖాలీద్, నాయకులు చోటుఖాన్, రాజు, హాజీ, అడ్డు, నజీర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

***జిల్లా జడ్పీ సీటు మాదే:***
త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మేజార్టీ స్థానాలను కైవసం చేసుకుని జిల్లా జడ్పీ చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకుంటామని ఆయన ధీమాను వ్యక్తం చేశారు. అందోలు నియోజకవర్గంలో ఎక్కడి నుంచైనా రాజనర్సింహ ఫౌండేషన్ చైర్మన్ త్రిష రాజనర్సింహ జడ్పీటీసీ పోటీచేస్తారని, జడ్పీ చైర్ పర్సన్‌గా కూడా ఆమె ఉంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీల అభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కవన్నారు.

# సంగారెడ్డి నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించిన టీపీసీసీ

### వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**
రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో అభ్యర్థులు ఖరారు పై నియోజకవర్గ కన్వీనర్ ఆంజనేయులు సదాశివపేట బ్లాక్ ప్రెసిడెంట్ రామ్ రెడ్డి, సంగారెడ్డి బ్లాక్ ప్రెసిడెంట్ రఘు గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు మరియు మండల అద్యేక్షులులతో సమావేశం నిర్వహించిన జగ్గారెడ్డి గారు సోమవారం నాడు కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీటీసీ, జడ్పీటీసీ,అభ్యర్థులు నామినేషన్ వేసేలా చూడాలని తెలిపారు ఆదివారం నాడు వెంకటేశ్వర గార్డెన్స్ మల్కాపూర్ లో కార్యకర్తలు సమావేశం లో ఎంపీటీసీ జడ్పీటీసీ అభ్యర్థులను ప్రకటిస్తానని జగ్గారెడ్డి తెలిపారు నియోజకవర్గంలోని అన్ని జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని అన్నారు..

# చింతా ప్రభాకర్ కృషి వల్లే సదాశివపేట పట్టణ అభివృద్ధి

**విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు వెల్లడి**



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**
సదాశివపేట పట్టణాభివృద్ధికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ నిరంతరం కృషి చేస్తున్నారని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చీల మల్లన్న, మాజి మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మున్సిపల్ మాజి వైస్ చైర్మన్ చింతా గోపాల్ లు అన్నారు. గురువారం సదాశివపేట పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పట్టణ అభివృద్ధికి టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో రూ పది కోట్లు పనులకు ఈనెల 7న టెండర్లు పిలవబడిందన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ముఖ్యమంత్రి నిధుల ద్వారా మాజీ మంత్రి హరీష్ రావు సహకారంతో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ రూ 25 కోట్లు మంజూరు చేయించడం జరిగిందన్నారు. అందులో మొత్తం 324 పనులకు గాను 208 పనులకు మాత్రమే ప్రభుత్వం రూ 13 కోట్లు మంజూరు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పక్షపాత ధోరణి అవలంబించి సదాశిపేట పట్టణ అభివృద్ధికి అడ్డుపడుతున్నారని బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కోడూర్ అంజయ్య, అక్బర్ హుస్సేన్, ఇంద్ర మోహన్ గౌడ్, నాగుల విజయ్ కుమార్, నాగనాథ్, బరాడి శివ, నాసీర్, వాదోని రాజు, జబ్బర్, దిడిగే నాగేష్, ఫణి, కామేల్, ఆయుబ్ తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి వలసలు

**కొండాపూర్, మేజర్ న్యూస్**



కొండాపూర్ మండల రాజకీయాల్లో కొత్త సమీకరణాలు నెలకొన్నాయి. బి ఆర్ఎస్ పార్టీకి గట్టి బలమైన కేడర్‌గా ఉన్న సీనియర్ నాయకుడు షాబుద్దీన్ మై బలి ఆధ్వర్యంలో సుమారు 30 మంది టిఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమం ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. చేరికైన వారిని సి.డి.సి చైర్మన్ రామ్ రెడ్డి కండువా కప్పి పార్టీకి ఆహ్వానించారు. అనంతరం నాయకులు టి.పి.సి.సి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని కలిశారు ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ, “కొండాపూర్ మండలం కాంగ్రెస్ బలమైన స్థావరం. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పిటిసి, ఎంపీపీ, 12 ఎంపీటీసీ స్థానాలన్నీ కాంగ్రెస్ తరఫున గెలిపించాలి” అని నేతలకు సూచించారు.తాజాగా పార్టీలో చేరిన మై బలి మాట్లాడుతూ, “కొండాపూర్ మండలంలోని ప్రతి గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి, ఎంపీపీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని, కొండాపూర్ మండలం కాంగ్రెస్ కంచుకోటగా మరోసారి నిరూపిస్తాం” అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, సొసైటీ చైర్మన్ మాణిక్ రెడ్డి, కారా మోహిని, సారా శోకత్ అలీ, నైకోటి అబ్దుల్ కజమీయా, నైకోటి మహమ్మద్ శివ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లైసెన్స్ తుపాకులను స్థానిక పోలీస్ స్టేషన్లలో అప్పగించాలి.......

## పోలీస్ కమీషనర్.....విజయ్ కుమార్...

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**



స్థానిక సంస్థల ఆర్డినరీ ఎలక్షన్స్ ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున లైసెన్స్ తుపాకులు కలిగి ఉన్న వ్యక్తులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఈ నెల 11 లోపు అప్పగించాలని పోలీస్ కమీషనర్ విజయ్ కుమార్ గురువారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ పూర్తయిన తర్వాత తిరిగి నిబంధనల ప్రకారం తీసుకోవాలని అన్నారు. ఈ నెల 11 లోపు తుపాకులు డిపాజిట్ చేయని వారిపై రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ ఆదేశానుసారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారదర్శకంగా విష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణ గురించి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను ప్రజలు ప్రజా ప్రతినిధులు తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. జిల్లాలో బార్డర్ పోలీస్ స్టేషన్లలో 05 చెక్పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 24%శ%7 వాహనాలు తనిఖీ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ విజయం ఖాయం..

**దుబ్బాక మేజర్ న్యూస్:**



స్థానిక సంస్థల ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించబోతుందనిని నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. దుబ్బాకలో ఏర్పాటు చేసిన దౌల్తాబాద్, రాయపోల్, చేగుంట, నార్సింగి. మండలలకు సంబంధించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ,ప్రభుత్వం పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారని ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అవలంభించాల్సిన వ్యూహాలు అభ్యర్థుల ఎంపిక ప్రచార శైలి ప్రజల్లోకి ప్రభుత్వ పథకాలను తీసుకెళ్లడం ప్రతిపక్షాల విమర్శలకు ఎప్పటికప్పుడు ధీటుగా బదులివ్వడం సోషల్ మీడియాలో జరిగే అసత్య ప్రచారాలను ఎదుర్కొని ప్రజలకు నిజాలు తెలియజేయడం వంటి పలు అంశాలు సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు నాయకులకు టికెట్ల కేటాయింపులో మొదటి ప్రాధాన్యం ఇస్తామన్నారు. టికెట్ల కేటాయింపు విషయంలో పార్టీ నాయకులు కార్యకర్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటామన్నారు. నాయకుల మధ్య సమన్వయ లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరువేయాలన్నారు. సోషల్ మీడియా వేదికగా ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ఆరోపణలను బలంగా తిప్పికొడుతూనే ప్రజలకు వాస్తవాలు తెలిపేలా కార్యకర్తలను సమాయత్తం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐలపురం కనకయ్య యాదవ్ దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు పడాల రాములు రాయపోల్ అధ్యక్షులు తప్పటి సుధాకర్ చేగుంట అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ నార్సింగ్ అధ్యక్షులు వినోద్ కుమార్ గుప్తా సీనియర్ నాయకులు కర్ణాల శ్రీనివాసరావు జిల్లా నాయకులు ఆత్మ కమిటీ డైరెక్టర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముగిసిన టీజీఈఎపిసెట్(బైపిసి) కౌన్సెలింగ్

## 700 మంది విద్యార్థుల హాజరు



**మేజర్ న్యూస్, నంగునూరు:-** బీ ఫార్మసీ, ఫార్మ్ డి, ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్, బయో మెడికల్ ఇంజనీరింగ్ బయోటెక్నాలజీ కోర్సులలో ప్రవేశాల కోసం నిర్వహించిన టీజీఈఎపిసెట్(బైపిసి) కౌన్సిలింగ్ కు రాజగోపాలపేట పాలిటెక్నిక్ లో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రంలో 700 మంది అభ్యర్థులు హాజరయ్యారని రాజగోపాలపేట పాలిటెక్నిక్ ప్రధానాచార్యుడు, సహాయ కేంద్రం సమన్వయకర్త అలుగోజు గోవర్ధన్ తెలిపారు. ఈ నెల 7వ తేదీన ప్రారంభమైన టీజీఈఎపిసెట్(బైపిసి) - 2025 కౌన్సెలింగ్ గురువారం ముగిసిందని రాజగోపాలపేట తెలిపారు. మూడు రోజులుగా నిర్వహించిన ఈ కౌన్సిలింగ్ లో ఇంటర్ (బైపిసి) ఉత్తీర్ణులై, టీజీఈఎపిసెట్(బైపిసి) -2025 లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు వివిధ ధ్రువపత్రాల పరిశీలన చేసి, వెబ్ ఆప్షన్స్ కు సంబంధించిన సూచనలు ఇచ్చామని తెలియజేశారు. స్లాట్ బుకింగ్ విధానములో నిర్వహించిన ఈ కౌన్సిలింగ్ లో మూడు రోజులలో 700 మంది విద్యార్థులు కౌన్సెలింగ్ లో పాల్గొన్నారని ఆయన తెలిపారు. ఈ కౌన్సిలింగ్ ప్రక్రియ అభినవ్ గారి పర్యవేక్షణలో వై.రాజు, వి రామకృష్ణ, సయ్యద్ షహబాజ్, విజయ్ కుమార్, శ్రీనివాస్, మధుబాబు, దీపిక, నవీన్ కుమార్, రాజేశ్, మంజుల, వాణి, వేణుమాధవ్ తదితరులు పాల్గొని విద్యార్థుల ధ్రువ పత్రాలను పరిశీలించారు.

# నామినేషన్ల పై నేతల నజర్..

## -తోలి రోజు నారాయణరావుపేట లో ముగ్గురు నామినేషన్ దాఖలు

## -రూరల్ మండలంలో ఆలస్యంగా వచ్చి వెనుదిరిగిన అభ్యర్థి



**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:** గ్రామ పంచాయితీ ఎన్నికలలో బాగంగా గురువారం నుండి నామినేషన్ల ప్రక్రియ ను ప్రభుత్వం ప్రారంభించిన నేపథ్యంలో తోలి రోజు సిద్దిపేట రూరల్ మండలంలో తోర్నాల గ్రామానికి చెందిన కొత్తూరి నరహరి కాంగ్రెస్ పార్టీ మద్దతు దారునిగా జడ్పిటిసిగా బరిలో నిలిచేందుకు నామినేషన్ దాఖలు చేసేందుకు రాగా, అప్పటికే సమయం అయిదు గంటల ఒక నిమిషం కావడంతో అతడి నామినేషన్ తీసుకునేందుకు అధికారులు నిరాకరించారు. దీంతో అతడు నిరాశతో వెనుదిరిగి వెళ్లాడు. నారాయణరావుపేట మండలం లో జడ్పిటిసి అభ్యర్థిగా మల్యాల గ్రామానికి చెందిన బర్మ రామచంద్రం , గోపులాపూర్ గ్రామానికి చెందిన నిరుగోండ దేవయ్య, నారాయణరావుపేట కు చెందిన గౌటి స్వామి(బాబేష్) లు ముగ్గురు కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులుగా నామినేషన్ ను దాఖలు చేసారు. కాగా హైకోర్టు ఎన్నికలపై స్టే విధించడంతో ఎంపీడీవో ఆఫిస్ లకు వచ్చిన పలువురు ఆశావాహులు నిరాశతో వెనుదిరిగారు.





# చోరీకి గురైన ల్యాప్టాప్ లు, కంప్యూటర్లు లభ్యం....



**మద్దూర్/మేజర్ న్యూస్....**
మద్దూరు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో గత నెల 27న స్కూలు వెనక నుంచి కంప్యూటర్ ల్యాబ్ లోకి దొంగలు ప్రవేశించి తొమ్మిది ల్యాప్ టాప్ లు, మూడు కంప్యూటర్లు ఎత్తుకెళ్లారు. ఈ సంఘటనపై పోలీసులు విచారణ జరుగుతున్న సమయంలోనే కేసులో పలు ట్విస్ట్ లు చోటుచేసుకున్నాయి. చోరీకి గురైన ల్యాప్ టాప్ లు, కంప్యూటర్లు, గురువారం మోడల్ స్కూల్ గేటు ఎదుట ప్రత్యక్షమయ్యాయి. చోరీకి గురైన సంఘటనపై స్కూల్ ప్రిన్సిపాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు క్లూస్ టీం సహాయంతో విచారణ చేపట్టి అన్ని వైపుల నుంచి పోలీసులు నిగా పెట్టడంతో ఈనెల ఆరవ తేదీన మోడల్ స్కూల్ కి కొద్ది దూరంలో ఓ పంట చేనులో కీబోర్డులు, మౌస్ లు, చార్జర్లు, దొరికాయి. దీంతోపాటు పోలీసులు వాటిని స్వాధీనం చేసుకొని విచారణను మరింత ముమ్మరం చేశారు. గురువారం ఉదయం స్కూల్ గేట్ వద్ద 9 ల్యాప్టాప్ లు, మూడు కంప్యూటర్లు, పడవేసి ఉండగా అటుగా వెళుతున్న స్థానికులు చూసి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో చేర్యాల సిఐ శ్రీను సంఘటనా స్థలానికి చేరుకొని వాటిని పరిశీలించి స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు డాగ్ స్క్వాడ్ ల సహాయంతో స్కూల్ పరిసరాలలో విచారణ నిర్వహించారు. చోరీకి గురైన పరికరాలు ఒక్కొక్కటిగా దొరకడం మండల కేంద్రంలో చర్చనీయాంశంగా మారింది. తెలిసిన వ్యక్తులే ఈ చోరీకి పాల్పడి ఉంటారని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సీఐ వెంట పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంపై వలస సుభాష్ చంద్రబోస్ ఆగ్రహం

**హుస్నాబాద్, మేజర్ న్యూస్, (అక్టోబర్ 9):**



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై గురువారం హైకోర్టు స్టే విధించడంపై జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బీసీ వలస సుభాష్ చంద్రబోస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని, బీసీల నోటికాడి ముద్దను లాగేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ తొందరపాటు వల్లే తమకు అన్యాయం జరిగిందని విమర్శించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో బీసీల సత్తా ఏంటో చూపిస్తామన్నారు. ఇవాళ సాయంత్రంలోగా ప్రభుత్వ స్పందన చూసి జాతీయ బీసీ సంక్షేమ సంఘం నుండి రేపటి బంద్ కు పిలుపునిస్తామని స్పష్టం చేశారు. కోర్టులను అడ్డంపెట్టుకుని బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవాలని చూస్తే తగిన గుణపాఠం తప్పదని ప్రభుత్వాన్ని వలస సుభాష్ చంద్రబోస్ హెచ్చరించారు.

# లారీని ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు...

## ముగ్గురికి తీవ్ర గాయాలు,మరో పదిమంది స్వల్పంగా...

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్...**




ఆర్టీసీ బస్సు ఆగి ఉన్న లారీకి ఢీ కొట్టిన ఘటన కుకునూరుపల్లి మండల కేంద్రంలో గురువారం ఉదయం జరిగింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కోరుట్ల డిపోకు చెందిన సూపర్ లగ్జరీ బస్సు కోరుట్ల నుండి హైదరాబాద్ కు వెళ్లే క్రమంలో కుకునూరుపల్లి రైల్వే బ్రిడ్జి వద్ద ఆగి ఉన్న లారీని బస్సు డ్రైవర్ నిద్ర మత్తులో ఢీ కొట్టాడు.బస్సు డ్రైవర్ మరియు ప్రయాణికుల ముగ్గురికి తీవ్ర గాయాలు,మరో 10 మందికి స్వల్పంగా గాయాలు కాగా 108 అంబులెన్స్ సహాయంతో గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# మద్దూర్ రైతు వేదికలో పోషణ మాసోత్సవం




**మద్దూర్/మేజర్ న్యూస్....**
మద్దూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో గురువారం పోషణ మాసోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సిడిపిఓ రమాదేవి, సూపర్వైజర్ పుష్పలత లు హాజరై మాట్లాడుతూ బాలింతలు గర్భిణీలు నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే తీసుకోవాలని సూచించారు. అనంతరం చిరుధాన్యాల ప్రాముఖ్యతపై బాలింతలకు గర్భిణీలకు అవగాహన కల్పించారు. చక్కెర, ఉప్పు వాడకాన్ని తగ్గించాలని దానివల్ల అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. ప్రకృతిలో సహజంగా లభించే పప్పులు ఆకుకూరలు కూరగాయలు వంటి వాటిని ఎక్కువగా ఉపయోగించాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పిల్లలు ఆడుకోవడానికి కర్ర బొమ్మలు ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో లద్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఎస్ఓ స్వప్న, అంగన్వాడీ టీచర్లు, బాలింతలు, గర్భిణీలు, కస్తూర్బా పాఠశాల విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాకలో బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా నిర్వహణ..

**దుబ్బాక మేజర్ న్యూస్:**
దుబ్బాక ప్రధాన గ్రామదేవత అయిన బొడ్రాయి (నాభిశిల భూలక్ష్మిదేవి) ప్రతిష్ఠాపన మహోత్సవంలో భాగంగా గురువారం రోజున వివిధ పవిత్ర కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. సందర్భంలో గణపతి పూజ, పుణ్యాహవాచనము, పంచగవ్య ఆరాధన, యాగశాల ప్రవేశం, అఖండ దీప స్థాపన, మంటప ఆరాధనలు, ప్రధాన కలశ స్థాపన, ఉపచార పూజలు వైభవంగా జరిగాయి.ఈ విశిష్ట కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ పాల్గొని బొడ్రాయిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



# ఏటీసీని సందర్శించిన అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్.....

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్...**



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ కాలేజీలో అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ ను గురువారం జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్ సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూవిద్యార్థులకు ట్రైనింగ్ ఎలా ఇస్తున్నారు.అనే విషయాలను అడిగి తెలుసుకోని అధునాతనమైన నైపుణ్యాలను ప్రతి ఒక్క విద్యార్థి అందిపుచ్చుకొని భవిష్యత్తులో అత్యున్నతమైన స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు.ట్రైనింగ్ టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా బిజెపి నుంచి టీఆర్పీలో చేరికలు

## నారాయణరెడ్డి కి కండువా కప్పి ఆహ్వానించిన తీన్మార్ మల్లన్న
## టిఆర్పి రాష్ట్ర కార్యదర్శి నగేష్ ముదిరాజ్ గజ్వేల్ ఇంచార్జ్ ఇమాంపురం యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో
## భారీగా చేరిన వివిధ పార్టీల నాయకులు





**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి దొడ్ల నారాయణరెడ్డి తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా దొడ్ల నారాయణరెడ్డి మాట్లాడుతూ, "బీజేపీ పార్టీలో నేను కష్టపడి పనిచేసినా, నాకు తగిన గౌరవం రాలేదు. నేను చేసిన కృషికి గుర్తింపు దక్కలేదు. అందుకే ప్రజా సమస్యలకు అండగా నిలుస్తున్న తెలంగాణ రాజ్యాధికార పార్టీని ఆశ్రయించాను" అని అన్నారు. చేరికల సందర్భంగా తీన్మార్ మల్లన్న దొడ్ల నారాయణరెడ్డిని ఆహ్వానిస్తూ, పార్టీ బలోపేతం కోసం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్య దర్శి నగేష్ ముదిరాజ్ మాట్లాడుతూ రానున్న కాలంలో పార్టీని బలోపేతం చేసి రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే పార్టీ విస్తృతంగా బలోపేతం అవుతుంది 2028 లో బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు వెళు _న్నాం ప్రతి నియోజకవర్గంపై టిఆర్పి జెండా ఎగరవేస్తాం అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా మా బలమెంటో చూపిస్తామని తెలియజేశారు. ఈమాపురం యాదగిరి గౌడ్ మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం వ్యాప్తంగా అటు బి ఆర్ ఎస్ కు ఇటు కాంగ్రెస్కు గట్టి పోటీ ఇస్తున్నాం తెలంగాణ రాజ్యాధికార పార్టీ లక్ష్యం ఒకటే బీసీలు రాజ్యాధికారంలోకి రావడం దానికి ఎంత కష్టపడాలో అంత కష్ట పడుతున్నాం. 2028లో అన్ని పార్టీలకు పోటీ ఇచ్చి రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ మెదక్ నియోజకవర్గం గజ్వేల్ నియోజకవర్గం పలు పార్టీలకు చెందిన లీడర్లు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ, జెడ్పిటిసి, ఎన్నికల మెదక్ జిల్లా సాధారణ పరిశీలకురాలుగా ఐఏఎస్ అధికారి వాసం వెంకటేశ్వర్ రెడ్డి



**రామాయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేట నిజాంపేట్ మండల పరిషత్ కార్యాలయాల్లో నామినేషన్ ప్రక్రియను గురువారం పరిశీలించారు. గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని పక్కగా అమలు చేసేందుకు తీసుకున్న చర్యలు, పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాల కల్పన, తదితర వివరాలనునామినేషన్ కేంద్రాలలో ఏర్పాట్లను తనిఖీ చేశారు. హెల్ప్ డెస్కులు, రిటర్నింగ్ అధికారి చాంబర్, నామినేషన్ల స్వీకరణకు ఏర్పాటుచేసిన



టేబుళ్లు, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. ఎన్నికల సమర్థవంతంగా నిర్వహణ సూచన చేశారు. ఈ కార్యక్రమంలో సాధారణ పరిశీలకులు వెంట అదనపు కలెక్టర్ నగేష్ ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు

# రైతుల ధాన్యం ఎండబెట్టేందుకు స్థలం కేటాయించాలంటూ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన

**రామాయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేట మండలంలోని రాయలాపూర్ గ్రామ రైతులు గురువారం తహసీల్దార్ కార్యాలయం వద్దకు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ సమస్యలను వెల్లడించారు. ధాన్యం కొనుగోలు సీజన్ ప్రారంభమవుతున్న తరుణంలో రైతులు తాము కోత కోసిన వడ్లను ఎండబెట్టేందుకు సరైన స్థలం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సీజన్‌లో రాయలాపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి, రామాయంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా ధాన్యం సేకరణ జరుగుతుందని రైతులు తెలిపారు. అయితే, ప్రస్తుతం ఉన్న సంఘ స్థలం చాలక రోడ్డుపై, పొలాల్లో ధాన్యం ఆరబెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. రోడ్డుపై ధాన్యం పోస్తే రవాణాకు ఆటంకం కలుగుతోందని, పోలీసు అధికారులు కూడా అడ్డుకుంటున్నారని రైతులు వివరించారు. ఈ నేపథ్యంలో రాయలాపూర్ గ్రామంలోని ఎల్లమ్మ గుడి, హనుమాన్ గుడి ముందు ఉన్న సర్వే నెం. 881లోని ప్రభుత్వ భూమిలో కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని తహసీల్దార్ రజనీకుమారిని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. రోడ్డుపై వడ్లు ఆరబెట్టడం వాహనదారులకు ఇబ్బందికరమని, ప్రమాదం కూడా ఉందని రైతులు పేర్కొన్నారు. కనుక ప్రభుత్వమే తక్షణం ప్రత్యామ్నాయ స్థలం కేటాయించి తమ సమస్యను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ వినతి పత్రం సమర్పణ కార్యక్రమంలో సుమారు 50 మంది రైతులు పాల్గొన్నారు.



# నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా సాధారణ పరిశీలకులు

**సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**



2వ సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా జిల్లా పరిధిలోని చేర్యాల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ నామినేషన్ ప్రక్రియను జిల్లా సాధారణ పరిశీలకులు చంద్రశేఖర్ రెడ్డి గురువారం రోజున పరిశీలించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం నామినేషన్ జరగాలని, ప్రతి అప్లికేషన్ క్షుణ్ణంగా పరిశీలించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యాలయం చుట్టూ గట్టి బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రమేష్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య తదితరులు పాల్గొన్నారు.

# డిపో మేనేజర్ కు కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు

**మిరుదొడ్డి, మేజర్ న్యూస్......**

గతంలో మాదిరిగా సిద్ధిపేట నుండి ధర్మారం ,మిరుదొడ్డి మీదుగా రుద్రారం వరకు బస్ సౌకర్యాన్ని పునరుద్ధరించినందుకు గాను స్థానిక డిపో మేనేజర్ రఘు కు ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్ సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బస్ లో ప్రయాణం సురక్షితంగా సుఖవంతంగా సుశిక్షితులైన డ్రైవర్లచే భద్రంగా ప్రయాణీకులను గమ్యానికి చేరవేయడం జరుగుతుందన్నారు. ఇంతకు ముందు లాగానే రుద్రారంలో నైట్ హాల్ట్ ఉంటుందన్నారు. మండల కేంద్రంలోని నూతన బస్టాండ్ లోపలికి బస్సులు రావడానికి కృషి చేసిన డిపో మేనేజర్ సేవలను స్థానికులు హర్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఎంపీటీసీ నర్సింలు,స్వామి, నాగరాజు ,నరేందర్ రెడ్డి, ఆంజనేయులు, రమేష్ ,శ్రీశైలం ,రాజయ్య తో పాటు పాల్గొన్నారు.

# బీసీలను వంచించడానికి చేసే ప్రయత్నమే హైకోర్టు స్టే ఇవ్వడం

## మెదక్ పట్టణ బి ఆర్ ఎస్ పట్టణ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**



42 శాతం బీసీ రిజర్వేషన్ పై ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 9 .42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాలని విడుదల చేసిన జీవోను హైకోర్టు స్టే ఇవ్వడంతో ప్రభుత్వం జీవో నంబర్ 9 చట్టబద్ధత చేయడంలో ప్రభుత్వం విఫలమైంది కేవలం బీసీలను మభ్య పెట్టడానికి 42 శాతం రిజర్వేషన్ పేరుతో స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వ్యక్తిగత లాభం కోసం చేసిన రేవంత్ రెడ్డి గారి డ్రామా అని తేలిపోయింది రేవంత్ రెడ్డి గారికి కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల మీద నిజంగా నిజాయితీ ఉంటే పార్లమెంటులో చట్టసభల 9 షెడ్యూల్లో చేర్చడానికి తమ పోరాటాన్ని పార్లమెంటులో కొనసాగించాలని కేవలం తెలంగాణలో హైకోర్టులో ఈ జీవో చెల్లదని తెలిసి కూడా బీసీలను మోసం చేయడానికి ఒక అబద్ధపు జీవో 9 ను తీసుకువచ్చి గత నాలుగు నెలలుగా డ్రామాలు చేసి విఫలమైందని హైకోర్టు స్టే ప్రభుత్వ నిజస్వరూపానికి ప్రభుత్వం బీసీలకు ఇచ్చే 42 శాతం మీద వారి నిజాయితీ తేలిపోయింది అబద్ధపు జీవోలతో బీసీలను మోసం చేయకుండా చట్టబద్ధత కోసం 9 షెడ్యూల్లో చేర్చడం కోసం ప్రభుత్వం ఇప్పటికైనా వారి నిజాయితీని నిలుపుకోవాలని బి.ఆర్.ఎస్ పార్టీ మెదక్ పట్టణ శాఖ హెచ్చరిస్తున్నాం